# ధర్మపన్నమ్

★

కథానిక

★

కీ. శే. శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి

నీ కన్నకొడుకు, నీవుచెప్పిన మాట విన కుండా చెడిపోతున్నాడు-అని అనుకుంటావా అది కేవలం, నీ బుద్ధిలోపం-నీ అహంకారం-అంతే కాని, ఆ విషయంలో వాడి దోషం ఎంత మాత్రమున్నూ లేదు.

కాని-ఇది, నీవు ససేమిరా ఒప్పుకోవు-వాడి మంచికోసమే చెపుతున్నా నంటావు-వాడు బ్రతికి బాగుపడాలనీ ముందు ముందు వృద్ధిలోకి రావాలనీ, నలుగురిలో తానొకడై తల ఎత్తుకుని, పైన బట్టవేసుకు తిరగాలనీ-ప్రయోజకుడు కావాలనీ-ఇందుకోసం యీ కంఠశోషంతా అంటావు.

సరేనయ్యా-నీ మాటమీద నాకు గురి ఉండ వచ్చు, కాని, అవతలవాడికి-వాడు నీ కొడుకైతే మాత్రం-అంత లక్ష్యమూ ఉండితీరాలని, ఏమిటి, నీకా హక్కు?

ఏం-పిస్సన్న చెప్పినంత మాత్రాన-వేసం కావాలనిపట్టుబడితే-ఇవాళకాదు-అవాళైనా ఎవడన్నా- ఒప్పుకున్నాడా?-

ఆదికాలంలో, శ్వేతకేతువు దీమా ఒక్క మారు జ్ఞాపకం చేసుకో-వాడు అప్పటికి పడ సారం పసిపాపడే-గట్టిగా ముక్కుపచ్చలన్నా ఆరనివాడే-అయితేమాత్రం-వాళ్ల నాన్న మాట విన్నాడా?-అంత ఋషిని పటుకుని గదమా యించాడా లేదా-

ఏం-ఇంకా జ్ఞాపకంరాలా, జరిగిన సంగతేమిటో-

ఆ రోజుల్లో-ఆడదంటే, కొట్టాంలోకట్టేసి ఉన్న గొడ్డుతో సమానం-ఇంట్లో వాడుకునే చెంబూ తప్పేలాతో సమానం-ఆసామికి ఉన్న చరాస్తితో, అదో పనిముట్టు-అరుగు మీద పరచిఉండే నలిగిన-చాప అతిథి ఎవరు వచ్చినా హాయిగా పడుకోవచ్చు-పడి దొర్ల వచ్చు అభ్యంతరం ఏమీలేదు-లేకపోగా అతిథి సత్కార సంభారాల్లో-అవసర సైవేద్యాల్లో అదొకటి-

అవన్నీ వట్టి గొడ్డురోజులంటావా?
ఆ మొగుళ్లందరూ పశువులంటావా?

అది, యిప్పటికి దామాయిషీ ప్రకారం నాగరికత అని అనడానికే వీలులేదంటావా?

అవు-నాకేం తగాయిదాలేదు-

కాని-ఇది ఒక్కటిమాత్రం మరచిపోకు: ఆ ఆసాములందరూ చచ్చు ఫుచ్చా చవటలు కారు-బ్రహ్మవేత్తలు కారటయ్యా-ఆ రొంపి వాళ్లజోలి మనకెందుకు కాని-అసలు త్రోవన్ను పద్దాం-

మాటకు అడ్డంవచ్చి-ఆ రోజుల్లో ఆచారం అది: ఆ నాటికి అది సరుచుకుపోయింది అంటావా?-అయితే, సవాల్ చేస్తున్నాను-

ఉద్దాలకుడి తాతలనాటినుంచీ తరతరాలుగా వస్తూన్న, ఆచారమే అది అనుకుందాం అయితే, ఆ అరువాయతీ వాళ్ల అబ్బాయికి ఎందుకు వంటపట్టింది కాదూ అంట! బొడ్డు ఊడని వేలెడు కుంక ఉన్నాడో లేడో-నాడు, ఆ శ్వేతకేతువు-గడ్డాలూ మీసాలు మొలిసిన తండ్రిని పట్టుకుని 'నాన్నా, నీవు యిన్నాళ్లనుంచీ అనుకుంటూన్నది తప్పు' అని గదమాయించి, యింటికి వేంచేసిన అతిథిని 'మా అమ్మ వంటిమీద చెయ్యివేశావా అంటే పళ్లు రాల్తాయి ఖబర్దార్!' అని నోరుచేసుకున్నాడా లేదా!

ఆశ్రమానికి వచ్చిన అతిథికి, తనకు కలిగినంతలో మృష్టాన్నసోపేతంగా భోజనం పెట్టాడు, మహర్షి ఉద్దాలకుడు,

తిన్నవాడు-తిన్న విశ్వాసాన, తనదోవన తాను, తపస్సుకోసి చక్కాబోయాడా? ఊహూ

ఆశ్రమవాటిలో ఎప్పుడూ నిత్యవసంతమే కనుక-తిన్న తిండి, నిమిషంలో ఒంటబట్టింది. పండువెన్నెల్లో అన్న సారం కాస్తా ప్రజ్వలించింది...

మహర్షి యిల్లాలు, అంతవరదాకా అతిథి సత్కారానికని సతమతమై...అప్పుడే భోజన శాలలోంచి, మడి విడిచి యివతలకు వస్తూంది

పసికందు, శ్వేతకేతుడు, తల్లివంక నెక్కి ముద్దులు కుడుద్దామని, బారసాచుకుని గున గున వస్తున్నాడు...ఇంతలో నడమంత్రంగా అమాంతం అతిథి తల్లికీ బిడ్డకూ అడ్డంవచ్చి ఒడిసి ఆ యిల్లాలుచేయి పట్టుకున్నాడు-ఒంటరి తనం వైపుకు లాక్కుంటున్నాడు...

మహర్షిపత్ని, తలఎత్తి, అతిథివంక చూసి ఆ కళ్లల్లో నకనక కనిపెట్టింది-భర్త వైపు చూసింది. తనగార్హస్థ్య ధర్మానికి వచ్చి

స్తానంటని, మెరమెచ్చుగా ఆయన తల పంకిం చాడు-విధేయురాలై, తల వంచుకుని, పశు త్వానికి, తరలిపోతూంది...

పసివాడికి...ఈ వైరం ఏమిటో అర్థం అయింటంటావా?

వాడు మహర్షి కొడుకు కాదెను-అలాటివాళ్లు పుట్టీ పుట్టడంతోనే-వయసు గుంటపూవులు పూస్తుంటన్నమాటే గాని-బుద్ధి అంతరిక్షానికి అందుతుంటుంది-

మానే చూడటంతోనే-ఏమీ నదురూ బెదురూ లేకుండా-అవతల మనిషిని అటకా యించాడు-

తల్లి కుర్రవాడి ఆర్భాటం చూసి చిత్తర పోయింది-

తండ్రి మాత్రం-

'అది అంతే!—

ఆడదంటే-అడవిలో విరగ్గాసే పండూ ఫలం వంటిది-ఆకలేసినవాడు ఎవడైనా సరే అనుభవించ వచ్చును-అంటూ, పుత్రవాత్సల్యం దారికి అడ్డం తప్పించి, తన దగ్గిరకు తీసుకోపోయినాడు-కాని,

శ్వేతకేతుడు తండ్రిని, విసిరికొట్టాడు-'నీ పెళ్లాం సంగతి కాదు. నేనంటూన్నది నా తల్లి మాట! నా తల్లిని, పరాయి మొగవాడు తాక కూడదు-

నీ తల్లి లోకంతోపాటే-ఏం అంటరు ఆడ వాళ్లూ అతిథిని కళ్లకద్దుకోవడం లేదా? దీని మొగానే పొద్దు పొడిచిందా-అని మహర్షి కసురుకున్నాడు-

'అలాగే!-అయితే ఇకనుంచి లోకంలో తల్లులందరూ-ఇల్లాళ్లందరూ, నా తల్లితో పాటే-ఇది నా ఆశాసనం ఈ క్షణం నుంచీ లోకంలో ప్రవర్తిస్తుంది-

మీ తరం యింతటితో అయిపోయింది... ఇక అంతా మా తరం!...'

ఇన్ని మాటలు అన్నాడో లేదో చెప్పలేం గాని ఇంత ఘాటుగా యింతకన్నా యింకా ఘాటుగా అని ఉంటాడు ...తండ్రి అంతటితో కిక్కురు మనకుండా ఊరుకున్నాడు...

వాడి పుణ్యమా అంటూ, ఆనాడు ఆ పసి పాపడు-తండ్రికీ అప్పట్లో చలామణీ అవు దూన్న, ధర్మానికీ ఎదురుతిరిగి నోరుచేసుకుని ఉండకపోతే ..యివాళటి వరకూ ఆడది చేట పెయ్యలాగా ఓ మూలను పడిఉండేదేకదా-

మధ్యకాలంలో, మనువు, ఆడదాన్ని ఎత్తి పడుతూ ఒకటి రెండు శ్లోకాలు గ్రంథంలో పట్టుబలవంతాన యిరికించిచా-అతిమ్మా ధర్మ వేత్తలంతనూ స్త్రీ స్వాతంత్ర్యం విషయంలో కిచకిచలాడుతూనే ఉండిరిగా...అందాకా ఎందుకూ, సుమతీశతకంలో పద్యం వర్ణించారు కదా అని, లావు చేవఉన్న మగవాడెవడైనా పస్తూలో ఉన్నా ఎక్కువైన ఏ సదవకాశమో లభించినప్పుడు యింటిదాని చెంప కాయకోట్టి రుండా ఊరుకుంటున్నాడంటావా-యీ నాటి కేసి-

ఎనిటో, గుడ్డిలో మెల్లగా, అవాళ వాడు తండ్రికి ఎదురు తిరగక పోయినట్లైతే-యీ మహిళలో వ్యూహాలన్నీ అంకురించడానికి యింకా ఎన్ని యుగాలు పట్టేవి, బాబా!

ఇంకో మెట్టు క్రిందకి దిగుదాం-

ప్రహ్లాదుడు ఏం అఘోరించాడు?-తండ్రి, ఎన్నివిధాలుగా చిలకకు చెప్పినట్టు చెప్పినా-విన్నాడా?-ఆయన మాట వినకుండా మొరా యించి నందువల్ల-వాడికేం, తీ పెళ్లిందా-చెడి పోయినాడా?—

నీదూ-వాడూ, యీ పుచ్చిపోయిన పుణ్య భూమిలో పుట్టకుండా-ఏరుషియాలో అవత రించి ఉంటే ఒకటోరకం విప్లవకారులుగా తయారైనాకాని ఊరేసి ఉండకపోయే వాళ్లా?-అదిగో-మళ్లీ, పితృవాక్య పరిపాలన అంటావ్-అనంతా, బాస్.

## వృధాచేయబడే మొక్కజొన్న పొత్తుల ఉపయోగము

మన దేశములో మొక్కజొన్న గింజలను పొత్తులనుంచి వేరుచేసిన పిమ్మట పొత్తులను వృధాగా అవతల పారవెయ్యడమో, లేక వాటిని వంట చెరకుగా ఉపయోగించడమో జరుగుతూంది. చాలా రకాల పొత్తులు ప్లయివుడ్‌లో మధ్యభాగముగా ఉపయోగించడాన్ని చాలా కాలంగా నిర్లక్ష్యం చేయబడింది. మొక్కజొన్న పొత్తి మంచి ఉష్ణ, హాకము కాను కనక వేడిమిని, శబ్దమును దీనిద్వారా సులభముగా చొరలేవు. నీరు, ఆవిరి, మంచు, తేమ దీనిని ఏమీ చేయలేవు. మొక్కజొన్న పొత్తులను కావలసిన మందములో సమభాగములుగా అడ్డముగా కోసి, తగిన జిగురుతో పలుచని పదార్థము అతికి ప్లయివుడ్‌గా తయారుచేయ వచ్చును.

ఈ విధముగా తయారయిన ప్లయివుడ్ కంటె తేలికగాను, తక్కువ ఖరీదులోనూ వుంటుంది. అంతేకాకుండా మన్నికకూడా బాగుంటుంది. ఈ ప్లయివుడ్‌ను ప్రారంభములో జాగ్రత్తగా భద్రపరచినట్లయితే ఇది ఎక్కువకాలం మన్నుతుంది.

[ఎ. వి. ఎస్.]